విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 11, మార్చి 2024

కేంద్ర ప్రభుత్వాన్ని గద్దెదింపుదాం

- కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా పనిచేయాలి..
- అల్ ఇండియా తంజీం-ఎ-ఇన్సాఫ్ నగర సమితి పిలుపు
- బీజేపీకి అధికారమిస్తే దేశం సర్వనాశనమే
- సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: కులమత రాజకీయాలను అవలంబిస్తున్న భారతీయ జనతా పార్టీని గద్దె దింపాలని అల్ ఇండియా తంజీం-ఎ-ఇన్సాఫ్ నగర సమితి సమావేశంలో వక్తలు పిలుపునిచ్చారు. ఆదివారం సీపీఐ జిల్లా పార్టీ కార్యాలయంలో అల్ ఇండియా తంజీం-ఎ-ఇన్సాఫ్ నగర సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి నాయకులు చాంద్ బాషా అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సి పిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, కాంగ్రెస్ మైనారిటీ నాయకులు దాదాగాంధీ పాల్గొన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ దేశంలో బీజేపీ పార్టీ అధికారంలో వచ్చినప్పటి నుండి మను వాదాన్ని అనుసరిస్తోం దన్నారు. ఎస్టి, ఎస్సీ, బీసీ ,మైనారిటీలకు వ్యతిరే కంగా వ్యవహరిస్తూ, కుల, మత రాజకీయాలు అవలంబిస్తున్న బీజేపీ పార్టీని త్వరలోనే గద్దెదించా లని పిలుపునిచ్చారు. లౌకిక వాదం భారత దేశంలో కరువైంది.. ధృవీకరణ పత్రాలు లేని ముస్లిమేతర వలసదారులకు పౌరసత్వం వేగవంతం చేయడానికి వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం, 2019 (సిఏఏ) అమలు కోసం నియమాలు 2024 లోక్‌సభ ఎన్నికల ప్రవర్తనా నియమావళికి ముందు జారీ చేయబడే అవకాశం ఉందన్నారు. బీజేపీను వచ్చే ఎన్నికల్లో ఓడించి భారతదేశ సార్వభౌమ త్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ అధ్య క్షులు మాట్లాడుతూ... సెక్యులర్ విధివిధానా లతో ఏకీభావించే పార్టీలైన కాంగ్రెస్, సిపిఐ, సీపీఎం పార్టీలకు ఓట్లువేసి గెలిపించమని కోరారు. మరొక్కసారి బీజేపీ పార్టీకి అధికారం కట్టబెడితే మన భారత దేశం నాశనం తథ్యం అన్నారు. ఈ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సెక్యులర్ పార్టీలకు ఓటు వేసి అందరికీ జాగృతం చేయాలన్నారు. నగర కార్యదర్శి మాట్లాడుతూ భారత్‌దేశం లో ఇప్పటి వరకు 4 వేల మసీదులను బీజేపీ వారు టార్గెట్ చేశారని, మతం పేరుపై రాజకీయాలు చేసే ఇలాంటి నీచమైన పార్టీలను ఎన్నికల్లో ఓడిం చాలన్నారు. సభకు హాజరైన ప్రతి ఒక్కరికీ ఇన్సాఫ్ కమిటీ ప్రాముఖ్యతను వివరించారు. సహాయ కార్య దర్శి అల్లి పీరా మాట్లాడుతూ... ప్రతి ఇంట్లో అందరికీ ఓటు ఉందో లేదో మరొక్కసారి సరి చూసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్నా, సీపీఐ నాయకులు, అల్ ఇండియా తంజీం-ఎ-ఇన్సాఫ్ సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీ బీజేపీ, జనసేన పార్టీలను ఓడిద్దాం ...

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: పదేళ్ల కాలం పాటు ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇస్తానంటూ దోసెడు మట్టి, ముంత నీళ్లు తెచ్చి అమరావతిలో వేసి ఇదే ప్రత్యేక హెూదా అని ప్రజల్ని మోసం చేస్తూ రాష్ట్రానికి ఓట్లు అడగడానికి వస్తున్న ప్రధాన మోడీకి సిగ్గు ఉందా అని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయం లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఏపీ రాజకీయాలు వ్యతిరేక ధోరణిలో ముందుకు వెళ్తోందన్నారు. భారతీయ జనతా పార్టీ కుల మతాల పేరుతో విభజిస్తూ పాలిస్తున్న వారికి టీడీపీ, జనసేన పార్టీలు కొమ్ముకాస్తున్నాయన్నారు. ప్రభుత్వాలు చేస్తున్న తప్పిదాలను ప్రజా ఉద్యమాలతో వ్యతిరేకిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విభజన హామీల చట్టాన్ని అమలు చేయలేక వైఫల్యం చెందిందన్నారు. అనంత, పుట్టపర్తి జిల్లా ల్లో బెల్ కంపెనీ, సెంట్రల్ యూనివర్సిటీ రాలే దన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఇండియా కూటమిలో భాగస్వాములైన కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం పార్టీల అభ్యర్థులను వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.

లోకేష్‌కు ఘన స్వాగతం

-శంఖారావం సభకు భారీగా తరలిన తెలుగుతమ్ముళ్లు

లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న కార్యకర్తలు

విశాలాంధ్ర-కనేకల్: రాయదుర్గంలో జరుగునున్న తెలుగుదేశం పార్టీ శంఖా రావం కార్యక్రమంలో పాల్గొన్నందుకు విచ్చే స్తున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు తనయుడు నారా లోకేష్ పాల్గొనేందుకు ఉరవకొండ నుండి రాయ దుర్గానికి వస్తున్న దారిలో హనుమాపురం దగ్గర ఆగ్రామ్ సర్పంచ్ జయరామ్ చౌదరి, శరవన్న గౌడ ఆధ్వర్యంలో లోకేష్‌కు పూల గుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. మాల్యం దగ్గర ఎండిపోయిన పొలాలను చూసి లోకేష్ కిందికి దిగి ఎండిపోయిన పంటలను ఈ ప్రభుత్వంలో రైతులు మిగిలేది కన్నీలేనంటూ ఎండిన పొలాలలో బీడు వారిన పొలాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు అంటూ ఇంకా కొద్ది రోజులు మాత్రమేనని అన్నారు. గత 50 ఏళ్ల చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా అనంత పురం జిల్లా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు అన్నారు. నీరులేక ఎండిన పంటలు గుంతల రోడ్లు చూసి చెల్లించి పోయారు ఐదేళ్ల జగన్ పాలనలో పట్టుమని పది ఎకరాలకు కూడా సాగునీరు అందించే లేదన్నారు గత తెలుగుదేశం పార్టీ హయాం లో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా లక్షలాది మంది రైతులు జీవితాల్లో వెలుగులు నింపామ న్నారు సెల్ఫీ తీసుకున్నారు. కనేకల్ స్థానిక శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం దగ్గర తెలుగు తమ్ముళ్లు ఘనంగా స్వాగతం పలి కారు. కార్యక్రమంలో కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప. ఆనంద్‌రాజులు. బీటీ రమేష్ బాబు. మిల్లు చంద్రశేఖర్ గుప్తా. రైతు డిపో చాంద్ భాషా. వెంకటేశులు చౌదరి. నెం బర్ నాగభూషణం పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులు బాగా రాణించాలి

విశాలాంధ్ర-బొమ్మనహాల్: గ్రామీణ క్రీడా కారులు క్రీడల్లో బాగా రాణించి జాతీయ స్థాయికి ఎదగాలని ప్రతి సంవత్సరం గ్రామంలో వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని టీడీపీ యువ నాయకుడు సోమనాథ్‌గౌడ్ పేర్కొ న్నారు. ఆదివారం మండలంలోని గోవిందవాడ గ్రామంలో ఎన్ని రంగనాథేశ్వర స్వామి ఉత్స వాల్లో భాగంగా యువ తను క్రీడల్లో ఉత్సాహ పరిచేందుకు మండల స్థాయి వాలీబాల్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. గోవిందవాడ జట్టు విజయం సాధించగా విన్నర్ కింద రూ.10 వేలు ఉద్దేహాళ్ గ్రామ జట్టు రన్నర్ కింద రూ.6 వేల నగదు మెమెుం టోను టీడీపీ యువ నాయకుడు సోమనాథ్ గౌడ్ చేతులమీదుగా అందజేశారు. క్రీడాకారు లకు క్రీడా దుస్తులను బొమ్మనహాళ్ నవీన్ వితరణ చేశారు. టీడీపీ నాయకులు ఎన్‌జి వన్నూరుస్వామి, రుద్రముని, కట్టంబలి సుం కన్న మహాదేవటవులు వన్నూరు స్వామి, సొంటి వన్నూరు స్వామి పాల్గొన్నారు

జేసీ కుటుంబంతోనే ముస్లింలకు పెద్దపీట

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని 27వ వార్డు ఆసుపత్రి పాలెంలో తెలుగుదేశం, జనసేన పార్టీల ముస్లిం మైనార్టీ కమిటీ ఆధ్వ ర్యంలో కరపత్రాలు పంపిణీ చేస్తూ బాబు షూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెసి కుటుంబీకులైన దివాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి ముస్లిం మైనార్టీలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తూ పెద్దపీట వేశారన్నారు. ముస్లిం మైనార్టీలకు మున్సిపాలిటీలో కౌన్సిలర్లు, వైస్ చైర్మన్ గా ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ప్రస్తుతం వైస్ చైర్మన్ గా ముస్లిం మైనార్టీ కి పదవిని ఇచ్చి ముస్లిం మైనార్టీలకు ప్రాధాన్యత కల్పించిన ఘనత ఒక జెసి కుటుంబానికే దక్కుతుందన్నారు. కావున రాబోవు శాసనసభ ఎన్నికలలో యువకుడు, విద్యావంతుడు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జెసి అస్మిత్‌రెడ్డిని ప్రతి మైనార్టీ కుటుంబీకులందరూ ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిం చాల విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్రమంలో పట్టణ టీడీపీ, జనసేన పార్టీల ముస్లిమ్ మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

శంఖారావం సభ విజయవంతం చేద్దాం

- వైకుంఠం ప్రభాకర్ చౌదరి

విశాలాంధ్ర-జెఎన్‌టీయూఏ: టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం సభను విజయవంతం చేయాలని అనంత పురం మాజీ శాసనసభ్యుడు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. ఆది వారం అర్బన్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయ సమావేశం నిర్వహిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజా చైతన్యం, రాష్ట్ర ప్రగతి సంక్షేమం, అన్నదాతలు, నిరంకుశత్వం పాలన నిర్మూల నకు శంఖారావం సభ ప్రజా విశ్వాసాన్ని పొందుతూ ఉందన్నారు. అనంత పురం పట్టణంలోని రుద్రంపేట బైపాస్‌లో సోమవారం పివికెకె కళాశాలలో శంఖారావం సభ జరగనుంది. నారా లోకేష్ ఆదివారం సాయంత్రం అనంత లోనే బస చేయనున్నారు. అనంత అర్బన్ సీటి విషయంలో బాబుతో మాట్లాడు తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. పవన్ కళ్యాణ్ అనంతపురం వస్తే భుజాల మీద వేసుకొని గెలిపిస్తున్నాను అన్నారు. జిల్లాలోని టిడిపి, జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కే.జి.బివి పాఠశాలల్లో 6,11 తరగతులకు అర్హులు దరఖాస్తులు చేసుకోండి..

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : సమగ్ర శిక్ష-ఆధ్వర్యంలో నడుస్తున్న కే.జి.బి.విల్లో కస్తూర్బా బాలికా విద్యాలయాల్లో) 2024-25 విద్యాసంవత్సరంలో ఆరవ తరగతిలో ప్రవేశానికి, అలాగే 11వ తరగతి (ఇంటర్ మొదటి సంవత్సరం)లో ప్రవేశానికి అర్హులైన విద్యార్థినుల నుండి దర్శిస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖధికా రిణి వరలక్ష్మి మరియు సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు సమన్వయ కర్త జై. వరప్రసాద్ రావు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. 6,11 తరగతులతో పాటు 7,8,9 తరగతులలో మిగిలిపోయిన సీట్లను కూడా భర్తీ చేయనునట్లు తెలిపారు. సీట్ల భర్తీ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు పూరించాలని,12-03-2024, నుంచి 11-04-2024 వరకు దరఖాస్తులను సమర్పించుకోవాలని తెలిపారు. అనాథలు, బడి బయట పిల్లలు, బడి మధ్యలోం మానివేసిన పిల్లలు, "నిరుపేద్ (బి.పి.ఎల్) ఎస్సీ, ఎస్టీ, బి.సి, మైనారిటీ, బి.పి.ఎల్ వర్గాలకు చెందిన విద్యార్జనుల మాత్రమే దరఖస్తు చేసుకోహలు. ఏపీకేజీబి. ఏపీసీఫస్. ఇన్ అనే వెబ్ సైట్ ద్వారా సమర్పించాలి. ఆ దరఖా స్తులు మాత్రమే ప్రవేశాలకు సరిగనిచబడతాయి. ఎంపికైన విద్యార్థులకు మన మెసేజ్ ద్వారా సమాచారం అందిస్తామన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించండి

- సత్ప్రవర్తనతో జీవించేలా సూచించండి..
- పోలీస్ అధికారులకు ఎస్పీ ఆదేశాలు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని రౌడీషీటర్లను పోలీసు స్టేషన్లకు పిలిపించి కౌన్సెలింగ్ చేపట్టాలని ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశించారు. వీరి గత నేర చరిత్ర, ప్రస్తుత జీవన విధానం మరియు స్థితిగతులపై ఆరా తీయా లన్నారు. మీరు ఏ చెడు పని చేసినా పోలీసులకు తెలిసిపోతుందనే విషయం తెలియజేయాలన్నారు. పాత పంథా మళ్లీ పునరావృతమైతే చట్టపరమైన చర్యలు తప్పవని సూచించాలన్నారు. డబ్బు కోసం హత్యలకు పాల్పడితే కిరాయి హంతకులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని చెప్పాలన్నారు. రౌడీషీటర్లు బుద్ధిగా జీవించాలి. లేదంటే చట్టపరంగా ఉక్కుపాదం మోపుతాం. ప్రతీ రౌడీషీటర్ కదలికలపై లోతుగా నిఘా వేయాలని ఆయా పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తోక జాడించి అల్లర్లు, అలజడులకు పాల్పడినా... చెడునడతతో ఇతరుల్ని ఇబ్బంది పెట్టినా... నేరాలకు ఒడిగట్టినా ఎవర్నీ ఉపేక్షించవద్దని పేర్కొనాలన్నార. జిల్లాలో ఎక్కడైనా రౌడీషీటర్లు ఆగడాలు/దౌర్జన్యాలు చేస్తున్నా, పాత పంథా కొనసాగిస్తున్నా తన ఫోన్ నంబర్ 9440796800కు సమాచారం పంపాలన్నారు. సమాచారం తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడంతో వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.

అరాచక పాలనను తుదముట్టించడానికే మూడు పార్టీల కలయిక

-మాజీ మంత్రి పరిటాల సునీత

మాట్లాడుతున్న పరిటాల సునీత

విశాలాంధ్ర-రాప్తాడు: రాష్ట్రంలో ప్రస్తుతం సాగు తున్న అరాచక పాలనను తుదముట్టించడానికి టిడిపి, జన సేన, బిజెపిలు కలిశాయని మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యానించారు. అనంతపురంలోని ఆమె నివాసంలో మీడియాతో మాట్లాడుతూ టీడీపీ మొదటి నుంచి రాష్ట్ర ప్రయోజనాల కోసం పరితపిస్తోందని.. ఇక్కడ ప్రజలకు మంచి జరగాలన్నదే ఆలోచన అని అన్నారు అందుకే 2014 ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కలిశాయన్నారు. ఆ తర్వాత 2019 ఎన్నికల్లో వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని అన్ని వర్గాల వారు ఈ ప్రభుత్వ వైఖరితో విసిగిపోయారన్నారు. ఇలాంటి దుర్మార్గపు పాలన పోవాలంటే ఖచ్చితంగా మరోసారి 2014 పరిస్థితులు రిపీట్ కావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఈ ఆలోచనతోనే బిజెపితో కలిశారన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఏపీ ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడిందని.. అప్పులాంధ్రప్రదేశ్ గా రాష్ట్రాన్ని మార్చారని విమర్శించారు. కులంతో సంబంధం లేకుండా బీసీలు, ఎస్సీ, ఎస్టీలపై ఈ ప్రభుత్వంలో దాడులు జరిగాయన్నారు. బిజెపితో పొత్తు పెట్టుకున్నంత మాత్రాన మైనారిటీలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. 2014 నుంచి 19 వరకు మైనార్టీలకోసం రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇది కేవలం రాష్ట్ర ప్రయోజనాల కోసం పెట్టుకున్న పొత్తని అన్నారు. వైసీపీ పాలనలో ప్రభుత్వం అంటే కేవలం జగన్ రెడ్డి, విజయసాయి రెడ్డి, సజ్జల రామకృష్ణరెడ్డి, సుబ్బారెడ్డి, ధనుంజయ్ రెడ్డిగా మారిందన్నారు. రాష్ట్రానికి రావాల్సిన అన్ని అంశాలను సాధించుకుంటూ.. అన్ని వర్గాలకు న్యాయం చేసి.. రాష్ట్రాన్ని కాపాడుకోవటమే ఈ పొత్తు ఉద్దేశం అన్నారు.

బీజేపీ, టీడీపీ, జనసేన పొత్తు రాష్ట్రానికి మేలు

ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

విశాలాంధ్ర-ఉరవకొండ: ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెచప్పుడు ఢిల్లీ పెద్దలు తెలుసుకోవడం వల్లే నిన్న పొత్తు ప్రకటన చేశారని ఇది దేశంలోనే కీలక పరిణా మంగా ఉందని బిజెపి-టిడిపి-జనసేన పొత్తు రాష్ట్రా నికి మేలు కలయిక కాబోతోందని ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. ఆదివారం ఉరవకొండలో జరిగిన శంఖారావం సభలో కేశవ్ మాట్లాడుతూ ఈ కలయిక దేశానికి శుభశూచకమని ఆర్నబ్ గోస్వామి అనే జర్నలిస్టు తమ చానల్ లో చెప్పారని పేర్కొన్నారు. అభివృద్ధితో ఆదాయాన్ని సృష్టించి పేదలకు పంచడం చంద్రబాబునాయుడు సిద్ధాంతమని చేతగాని సిఎం జగన్ అప్పులు తెచ్చి పంచడంతో రాష్ట్రం ఆర్థికంగా కుప్పకూలే పరిస్థితి ఏర్పడిందని కేశవ్ ఆరోపించారు. పోలీసులకు లీవ్ ఎన్ క్యాష్ మెంట్ కూడా చెల్లించలేని దుస్థితి దివాలాకోరు ప్రభుత్వం రాష్ట్రంలో ఉందన్నారు. చంద్రబాబు హయాంలో అన్నివర్గాల ఉద్యోగులకు జీత,భత్యాలు పెరిగితే, జగన్ వచ్చాక తగ్గించారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చిన అరాచక ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేం దుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. 1994నాటి ఫలితాలు 2024లో పునరావృతం కాబోతున్నాయని మూడుపార్టీలకూటమి విజయదుందుభి మోగించ బోతోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో 20 వేలమంది పేదలకు ఇళ్లపట్టాలు, చెరువులకు నీటిని అందించామన్నారు.

జలదీక్ష చేసి మూడునెలల్లో నీరిస్తామన్న జగన్... అయిదేళ్లయినా 3ఎకరాలకు నీరివ్వలేదు, 3తట్టల మట్టి తీయలేదని అధికారంలోకి వచ్చాక జలదీక్ష మాని ధన దీక్షలో పడిపోయారని దోచుకోవడమే పనిగా పెట్టుకున్నా రని ఆరోపించారు. రూ.60ల క్వార్టర్ 180 రూపాయలు అయిందని 120 రూపాయలు నేరుగా తాడేపల్లి ప్యాలెస్ కు వెళ్తోందని రాష్ట్రంలో జగన్ ను ఓడించేందుకు ఆత్మ హత్యలు చేసుకున్న రైతు కుటుం బాలు, నిరుద్యోగులు, చేనేతలు దగాపడ్డ దళితులు, బిసిలు జగన్ తల్లీ, చెల్లితో పాటు 5కోట్ల ప్రజలు రెడీగా ఉన్నారని తెలిపారు.

ఓపీఎస్‌ను అమలు చేయాలి

లోకేష్‌కు ఉపాధ్యాయ సంఘం నాయకుల వినతి

విశాలాంధ్ర-ఉరవకొండ : సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేస్తామని ఎన్నికల ప్రణాళికలో చేర్చాలని కోరుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ను ఏపిటిఎఫ్ నాయకులు కలిసి విజ్ఞప్తి చేశారు. ఆదివారం శంకరావం కార్యక్రమంలో పాల్గొనడానికి ఉరవకొండకు వచ్చిన లోకేషను ఉపాధ్యాయ సంఘాల నాయకులు కలిశారు జీవో నెంబర్ 117 రద్దు, పెన్షనర్లకు అడిసినల్ క్వాంటం ఆఫ్ పెన్షనర్ను,కేజీబీవీ లో పనిచేస్తున్న టీచింగ్ స్టాఫ్ ను రెగ్యులర్ చేయుట మొదలగు సమస్యల పరిష్కారానికి సనుకులంగా స్పందించాలని ఏపీటీఎఫ్ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి బి. హనుమప్ప, జిల్లా ఉపాధ్యక్షుడు సాకే భాస్కర్, విడపనకల్ మండల్ ప్రధాన కార్యదర్శి తలారి నరసింహులు, ఉరవకొండ మండల్ పూర్వ అధ్యక్షులు కప్పట్రల్ దాదాకలందర్, వజ్రకరూరు మండల్ పూర్వ అధ్యక్షులు ఇమాంసాబ్, ఆదినారాయణ తదితరులు కలిసి వినతి పత్రం అందజేశారు.

చరిత్ర, సంప్రదాయాలు ప్రతి ఒక్కరికీ తెలియజేయాలి

పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి ఆర్.కె.రోజా

విశాలాంధ్ర అనంతపురం వైద్యం : వారసత్వ సంపదను కళ్లకు కట్టినట్టుగా తెలియజేసేలా పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు జిల్లా పురావస్తు ప్రదర్శనశాలను ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులు, క్రీడలు మరియు పురావస్తు శాఖ మాత్యులు శ్రీమతి ఆర్.కె.రోజా పేర్కొన్నారు.

ఆదివారం అనంతపురంలోని ఆదిమూర్తి నగర్‌లో అటవీ శాఖ కార్యాలయం ఎదురుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం-పురావస్తు, ప్రదర్శనశాలల శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు జిల్లా పురావస్తు ప్రదర్శనశాల ప్రారంభో త్సవ కార్యక్రమంలో మంత్రి ఆర్.కె.రోజా, కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామి రెడ్డి, పురా వస్తు, ప్రదర్శనశాలల శాఖ కమిషనర్ డా.జి.వాణిమోహన్, నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, పురావస్తు, ప్రదర్శనశాలల శాఖ సహాయ సంచాలకులు డా.వి.రజిత హా.రయ్యారు. మంత్రి ఆర్.కె.రోజా మాట్లాడుతూ పురా వస్తు , ప్రదర్శనశాలల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పురావస్తు ప్రదర్శనశాలను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. వారసత్వ సంపదను కళ్లకు కట్టినట్టుగా తెలియజేసేలా చక్కగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రూ.7 కోట్లతో పురావస్తు ప్రదర్శన శాలను చక్కగా డిజైన్ చేసి ఏర్పాటు చేశామన్నారు. ఇందులో పురాతన శిలాయుగం, మధ్య శిలయుగం, పూర్వ చారిత్రక గ్యాలరీలు, రాతి, జైన శిల్పాలు, బూడిద ముద్దలు, ఇనుప పనిముట్లు, ఎర్రకోట బొమ్మలు, ఇటుకలు, నాణేలు, పెయింటింగ్స్, చైనావేర్, పింగాణి సామాను, ఆయుధాలు లాంటివి ఏర్పా టు చేశామన్నారు. తెలుగు భాషలో అన్ని వివరాలు కనిపెట్టి చక్కగా ప్రదర్శించడం బాగుందన్నారు. రాగి, పంచలోహాలతో విగ్రహాలన్నీ చాలా ముచ్చటగా ఏర్పాటు చేశారన్నారు. 40 ఏళ్ల కింద కట్టిన కట్టడం శిథిలావస్థలో ఉంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు జిల్లా పురావస్తు ప్రదర్శనశాలను నిర్మించడం జరిగిందని తెలిపారు.

కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల కాలం నుంచి ఎంతో చరిత్ర కలిగిన అనంతపురం నగరంలో అలనాటి చరిత్రను కళ్లకు కట్టినట్టుగా చూపిస్తూ పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు జిల్లా పురావస్తు ప్రదర్శనశాలను ఎంతో చక్కగా ఏర్పాటు చేశారన్నారు. బిసినాటి కాలం పురాతన వస్తువులను సేకరించి జైన్ మతానికి, తాళపత్ర గ్రంథాలకు, పంచ లోహానికి, వివిధ జంతువులకు సంబంధించిన, జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన వివిధ వస్తువులను భద్రపరిచి పురావస్తు ప్రదర్శనశాలను ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు.

పొత్తులేనిది చంద్రబాబుకు రాజకీయం లేదు

- ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి

విశాలాంధ్ర-జెఎన్‌టీయూఏ: ముక్కలేనిది ముద్ద దిగదు అన్నట్లు.. చంద్ర బాబుకు పొత్తులేనిది రాజకీయం లేదు అని ఎమ్మెల్యే అనంత వెం కట్రామిరెడ్డి పేర్కొన్నారు. అనం తపురంలోని 46వ డివిజన్‌లో ఆదివారం ఇంటింటికి వైసీపీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ ప్రజా ఆశీర్వాదాన్ని పొందారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 2018లో మోడీపై చంద్రబాబు విమర్శలు చేశాడు. 40 ఏళ్ల ఇండస్ట్రీ 14 ఏళ్ల సీఎంగా చెప్పుకునే చంద్రబాబు ఒక సిద్ధాంతం ఒక విధానం లేకుండా అవకాశ వాద రాజకీయాలు చేయడంలో దిట్ట అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలు మాకు ఉన్నాయి.. అయితే బీజేపీతో సిద్ధాంతాలకు, మతతత్వాలకు మేము వ్యతిరేకం అని జగన్ స్పష్టంగా చేశారన్నారు. ప్రజల పక్షాన మేము నడుస్తున్నాం.. సంక్షేమ పథకాలతో నేరుగా ప్రజల ఖాతాలకు అందిం చమన్నారు. ఎన్ని ఒత్తులు పెట్టుకున్న ఎన్ని పార్టీలతో జత కలిసిన వైకాపా విజయకేతనం ఎగురవేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

శంఖారావానికి తరలిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు...

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: రాయదుర్గం పట్టణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేపట్టిన శంఖారావంకు మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు ఆదివారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాయదుర్గం అభ్యర్థి కాలవ శ్రీనివాసులు శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునివ్వడంతో మండలంలోని వివిధ గ్రామాల నుండి భారీ ఎత్తున టిడిపి కార్యకర్తలు, నాయకులు జై కాలవ శ్రీనివాసులు అంటూ నినాదాలు చేస్తూ బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, మండల సీనియర్ నాయకులు నాగల్లి రాజు, కాదు లూరు మోహన్‌రెడ్డి, ఎంపిటిసి మొండి మల్లికార్జున, మురడి గంగాధర, దొడ ఘట్ట రామాంజిని, తెదేపా నాయకులు రామకృష్ణ, మాజీ సర్పంచ్ వెంకటేష్, సోమన్నగౌడ, దుర్గప్ప, బించే బసప్ప, విరుపాక్షిగౌడ, తాయప్ప, బెల గళ్ల బసవరాజు, కోటి బసవరాజు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల అభివృద్ధి..

విశాలాంధ్ర-ఆత్మకూరు: టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని కన్వీనర్ ముట్టాల శ్రీనివాసులు తెలిపారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం సింగంపల్లి తండా, వై.కొత్తపల్లి గ్రామాల్లో నిర్వహించారు. మాజీ కన్వీనర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చంద్రబాబు సీఎం అయితేనే అభివృద్ధి

విశాలాంధ్ర-రాప్తాడు : సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీని గెలిపించి చంద్రబాబును సీఎంగా చేసుకుంటేనే రాష్ట్రం పురోభివృద్ధి సాధిస్తుం దని కనగానపల్లి మండల కన్వీనర్ యాతం పోతులయ్య, మండల ఇన్చార్జి నెట్టెం వెంకటేష్ అన్నారు. తూముచెర్ల, సీఎన్ కోట గ్రామాల్లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసీపీ పాలనలో అన్ని వర్గాలు ఇబ్బందులు పడ్డా యన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రావాల్సిన పథకాలకు స్వస్తి చెప్పా రన్నారు. ఇంటింటా తిరుగుతూ సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 11, మార్చి 2024

రాష్ట్ర ప్రజలను మోసం చేయడానికే బాబు బీజేపీతో పొత్తు

- సీపీఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంతియాజ్

విశాలాంధ్ర-ధర్మవరం: ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు బీజేపీతో పొత్తు పెట్టుకోవడం దారుణమని సీపీఎ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంతియాజ్ పేర్కొన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడతారని చెప్పడం నీటి మూటగా మారిందన్నారు. బీజేపీ పార్టీతో టీడీపీ పొత్తు పెట్టుకోవడం అర్థం కాని పరిస్థితిగా మారిందన్నారు. ఏపీ ప్రజలను మోసం చేసేందుకే టీడీపీ బీజేపీతో కుట్ర పన్నిందని తెలిపారు. 15 ఏళ్లుగా ప్రత్యేక హెూదా లేదని మరి చంద్రబాబు నాయుడు, జనసేన, బిజెపి మరిచారా? అని ప్రశ్నించారు. విశాఖ ఉక్కును బిజెపి పార్టీ అమ్ముకునేందుకు ప్రయత్నాలు చేయడం హాస్యస్పదంగా ఉందని తెలిపారు. విశాఖ ఉక్కును యధాస్థానంలోనే ఉంచి కార్మికు లకు న్యాయం చేసే విధంగా ఉండాలని హితవు పలికారు. టీడీపీ, బీజేపీతో కలవడం గొడ్డలి పెట్టుగా మారిందని తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఈ పార్టీల కుట్రలను గుర్తించి ఓడించాలని పిలుపునిచ్చారు. బీజేపీ కుంభకోణంలో మునిగిపోయిందని, ఎస్బిఐలో ఎలక్ట్రోల్ బాండ్స్ దాదాపు 55 శాతం ఉన్నాయని వాటిని సుప్రీంకోర్టు చివాట్లు పెట్టినా కూడా బుద్ధి రాకపోవడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, పార్టీ సీనియర్ నాయకులు భాషా, సీఐటీయూ నాయకులు ఆయుబ్‌ఖాన్, ఆదినారాయణ, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నామాల నాగార్జున, రైతు సంఘం మండల కార్యదర్శి మారుతి, సీపీఎం పార్టీ నాయకులు హరి,వెంకట స్వామి పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆగవు

-మద్దతు ధర ఇచ్చేంతవరకు ఉద్యమాలు
- రైతు సంఘం నాయకుడు ఆనంద రంగా రెడ్డి

విశాలాంధ్ర-మడకశిర : రైతులను అక్రమ అరెస్టులు చేసినంత మాత్రాన ఉద్యమాలను అణచలేరని రైతు సంఘం నాయకులు ఆనంద రంగారెడ్డి కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఓవైపు వర్షాలు పడక వేసిన బోర్లలో నీళ్లు రాక పెళ్లాం పుస్తెలు అమ్మి రాత్రి, పగలు కష్టపడుతూ పండించిన పంటకు కనీసం మద్దతు ధర కల్పించపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఏ వస్తువైనా తయారు చేసిన వాళ్లే వాటి ధరను నిర్ణయించే అధికారం ఉంటుంది.. అయితే రైతుకు మాత్రమే తను పండించిన పంటకు దళారులు ధరలను నిర్ణయించే అధికారం ప్రపంచంలో ఎక్కడా లేదని ఒక్క భారతదేశంలో మాత్రమే ఉందని మండపడ్డారు. ఏ దేశంలో అయితే రైతులను అణిచివేయబడతారో ఎప్పటికీ అభివృద్ధి సాధించవని తెలిపారు. మన దేశంలో రైతే రాజు అన్న సూక్తి జీవితాంతం సూక్తిగానే మిగిలిపోతుందని రైతులను దొంగల్లా భావించి అరెస్టులు చేస్తున్న దౌర్భాగ్యం మన దేశంలో జరగడం సిగ్గుచేటు అన్నారు. హర్యానా పంజాబ్ రైతులు కొంతకాలంగా ఢిల్లీలో రైతులు పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వాలని, గిట్టుబాటు ధర కల్పించి చట్టబద్ధత కల్పించాలని ధర్నాలు చేస్తున్నారని దీనికి మద్దతుగా సంయుక్త కిసాన్ మోర్చా రైతు సంఘాలు ఆదివారం రైతుల డిమాండ్లను ప్రభుత్వాలకు తెలిసే విధంగా రైలు రోకోకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మడకశిర రైతు సంఘం నాయకులు ఈ కార్యక్రమానికి వెళ్తున్నారన్న సమాచారం పోలీసులకు రావడంతో ఆనంద రంగారెడ్డి, సోముకుమార్, వేమారెడ్డి, రామకృష్ణారెడ్డి, రామిరెడ్డిలను ముందస్తుగా అదుపులో తీసుకొని ఆదివారం ఉదయం అరెస్టు చేశారు. దీనిని మడకశిర ప్రాంత రైతులు తీవ్రంగా ఖండించారు.

నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు

విశాలాంధ్ర-ధర్మవరం: జిల్లాలోని బుక్కపట్నం లో గల ఎస్. ఎస్. ఎస్. ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఈనెల 12వ తేదీన ఉద్యోగమేల నిర్వహిస్తున్నట్లు డిఐఈఓ ఏ. రఘునాథరెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఉద్యోగ మేళాకు పదవ తరగతి ,ఇంటర్మీడియట్, ఇంటర్మీడియట్ ఒకేషనల్, ఐటిఐ, డిప్లొమా, ఏదేని డిగ్రీ చదివిన నిరుద్యోగ యువకులకు ఈ ఉద్యోగమేల చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వం కల్పించిన ఈ చదవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకొని మంచి ఉద్యోగం సాధించి తమ జీవితాలకు బంగారపు బాట వేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు భారతి కోఆర్డినేటర్ సెల్ నెంబర్ 7981541994 కు గాని నాగార్జున కోఆర్డినేటర్ సెల్ నెంబర్ 939017421, తేజ్ కుమార్ ప్లేస్మెంట్ అధికారి 798988299 కు గాని సంప్రదించవచ్చునని తెలిపారు.

అదుపు తప్పిన మినీ బస్..

- డ్రైవర్ అక్కడికక్కడే మృతి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పోతుకుంట ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై ఆదివారం తెల్లవారుజామున ఓ మినీ బస్ అదుపుతప్పి, డ్రైవర్ శివకుమార్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు.. బత్తలపల్లి మండల చెందిన టీచర్స్ కాలనీలో ఉండు శివకుమార్ (36) కనగానపల్లి గ్రామానికి చెందిన తన తోటి శివ భక్తులతో పాటు తన మినీ బస్సులో తనే డ్రైవింగ్ చేసుకుంటూ శ్రీశైలం కు వెళ్లి తిరిగి తన తోటి శివ మాల ధారణ వ్యక్తులను కనగానపల్లి గ్రామంలో వదిలి ధర్మారం వైపు వస్తుండగా అనుకోకుండా మినీ బస్ అదుపు తప్పడంతో, బస్సు పార్టీలు కొట్టిందని తెలిపారు. డ్రైవర్ శివకుమార్ తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతుడు శివకుమార్‌కు భార్య చంద్రకళతో పాటు కుమారుడు, కూతురు ఉన్నారు. ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బత్తలపల్లి ప్రజలు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు కోరుతున్నారు.

ఘంటసాల సేవలు మరువలేనివి...

- 50వ వర్ధంతి సభలో కళాజ్యోతి కార్యదర్శి బాల కొండ రామకృష్ణ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కళాజ్యోతిలో పద్మశ్రీ స్వర్గీయ ఘంటసాల వారి 50వ వర్ధంతి ఉత్సవ వేడుకలు కళా జ్యోతి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించుకున్నామని కళాజ్యోతి కార్యదర్శి బాల గొండరామకృష్ణ, అధ్యక్షుడు కుంటి నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షుడిగా కళాజ్యోతి అధ్యక్షుడు కుంటిమల నారాయణ, ముఖ్య అతిథిగా ధర్మవరం రహదారులు అండ్ భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంజీవయ్య హాజరయ్యారు. అనంతరం కళాజ్యోతి అధ్యక్ష కార్యదర్శులు ముఖ్యఅతిథి మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలోనే కీర్తిశేషులు ఘంటసాల గానం చేసిన అనేక పాటలు అందర్నీ ముగ్ధుల్ని చేశాయని తెలిపారు. నాడు ఘంటసాల పాడిన పాటలు ప్రేక్షకుల హృదయాలలో గూడుకట్టుకున్నాయని తెలిపారు. ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్లోని అనేక జిల్లాలలో ఘంట సాల వర్ధంతి వేడుకలు అత్యంత వైభవముగా జరుపుకోవాలని మన అదృష్టం అని తెలిపారు. ఘంటసాల పాటలు ఎన్నిసార్లు విన్నా కూడా తనివి తీరదని తెలిపారు. మా కళాజ్యోతిలో ఇటువంటి కార్యక్రమం నిర్వహించుట మాకెంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. నాటి ఘంటసాల వర్ధంతి వేడుకలు సందర్భంగా గాయనీ గాయకులుగా పివి. రమణ-కాకినాడ, వరలక్ష్మి-గుంతకల్, జ్యోతి- అనంతపూర్ నుంచి ఘంటసాల పాటలు అందర్నీ చేశాయని తెలిపారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని కళాజ్యోతి కార్యవర్గం ప్రారంభించారు. తదుపరి కీర్తిశేషులు ఘంటసాలకు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి వందల సంఖ్యలో ఘంటసాల అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1998-99 సంవత్సరపు పదో తరగతి విద్యార్థులు నిర్వహించిన అపూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పాతికేళ్ల క్రితం ఒకే పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు నేడు ఒక్క చోట చేరారు. పాతికేళ్ల జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఈ అపూర్వ సమ్మేలానికి సంతోషాన్ని పంచుకున్నారు. పూర్వ విద్యార్థులైన దేగల రవి, కాసిఫ్, గోపి, రాఘవేంద్ర, రాజశేఖర్, మల్లన్న, బండ జనార్ధన్, జై కృష్ణ, కొండన్న, అప్పి రెడ్డి గారి సురేష్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డిలు పాతికేళ్లనాటి తమ స్నేహితులను కలిశారు. ఈ విద్యార్థుల అపూర్వ సమ్మేళనంలో 126 మంది విద్యార్థులు ఒకే చోట చేరి 22 మంది అప్పటి ఉపాధ్యాయులను తో మాట, మంతి కలుపుకుంటూ వారిని ఘనంగా సత్కరించారు. అలనాడు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను సైతం వారు తమ జ్ఞాపకాలను పంచుకుంటూ వారి ఆశీస్సులను పొందారు. ఆనాడు గురువులైన నాగప్రసన్న, పోలయ్య, లక్ష్మీదేవి, శ్రీదేవి, మేరీ, సుధాకర్ గౌడ్, నారాయణ స్వామి, వెంగముని, వెంకటేశు, నాగేష్ ,శ్రీనివాసులు, చెన్నారెడ్డి, రంగయ్య, గిరి, కొండయ్య, వెంకటస్వామి, అశ్వత్థ నారాయణ, సబిరాక నుం, రామలింగయ్యలను పూర్వ విద్యార్థులు ఎంతో ఆప్యాయతతో పలకరించారు. పూర్వ విద్యార్థులతంతా ఒక ట్రస్టుగా ఏర్పడ్డారు. తమ స్నేహితుల్లో ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే, వారికి ఆర్థికంగా ఆదుకునేందుకు సహాయపడుతుందని నిర్వాహకులు తెలిపారు. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పాతికేళ్ల నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సంబరాలను జరుపుకున్నారు. అంతేకాకుండా ప్రస్తుతం పూర్వ విద్యార్థులు ఒకరినొకరు మాట్లాడుకుంటూ ఎవరెవరు ఏమి చేస్తున్నారు? పిల్లల చదువులు? తదితర వాటిని అడిగి తెలుసుకుని తమ సంతోషాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో 126 మంది పూర్వ విద్యార్థులు, 26 మంది ఆనాటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత విద్యకు నమోదు చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వం ఆర్టీఈ 121 సీలో భాగంగా ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటవ తరగతి విద్యార్థులకు 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఉచిత విద్య కొరకు ఆన్లైన్లో ప్రవేశాలను దరఖాస్తు చేసుకోవచ్చునని మండల విద్యాశాఖ అధికారులు గోపాల్ నాయక్, రాజేశ్వరి దేవి తెలిపారు. 4వ తేదీ నుండి ఇవ్వడం జరిగిందని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, సీఆర్పీల ద్వారా వారి క్లస్టర్ పరిధిలోని గ్రామ/వార్డులోని ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారని తెలిపారు. అనాథ పిల్లలకు, హెచ్ఐవి ప్రభావితులకు ఐదు శాతం సీట్లు, షెడ్యూల్ కులాల వారికి 10 శాతం, షెడ్యూల్ తెగల వారికి నాలుగు శాతం, బలహీన వర్గాలకు అండ్ మైనారిటీలకు 6 శాతం సీటు ప్రభుత్వం కేటాయించారని తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి

విశాలాంధ్ర-ధర్మవరం : చంద్రబాబు నాయుడితోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య పట్టణ అధ్యక్షుడు పరిసే సుధాకర్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని 18వ వార్డులో టీడీపీ పట్టణ ప్రచార కమిటీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్ర మాన్ని నిర్వహించారు. అనంతరం టిడిపి నాయకులు సూపర్ సిక్స్ పథకాలతో పాటు డిక్లరేషన్ గురించి వార్డు ప్రజలకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యమని, అన్ని వర్గాల ప్రజలను మోసపూరిత ప్రకటనలతో మోసం చేయడం దారుణమని దుయ్యబట్టారు. కేవలం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష పార్టీ నాయకులపై దాడులు దౌర్జన్యాలు, కబ్జాలు, అక్రమ కేసులు బనాయిసు బెదిరింపులకు పాల్పడటం సరైన పద్ధతి కాదన్నారు. చంద్రబాబు నాయుడు మరోసారి ముఖ్యమంత్రి అయితేనే ప్రజలు సుఖశాంతులతో ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పనీకుమార్, భీమనేని ప్రసాద్ నాయుడు, నాగూర్ హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్, బోయ రవి చంద్ర, అత్తర్ రహీం భాష, తోట నారాయణస్వామి, పూజారి పోతులయ్య, క్లస్టర్ రామాంజి, అమర్నాథ్ చౌదరి, సూర్యనారాయణ, శ్రీనివాసులు, నాగేంద్ర, వాసుదేవా, వీరయ్య పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన, బీజేపీ కలయికతో విజయ దుందుభి మోగిస్తాం

- మాజీ మంత్రి పల్లె

విశాలాంధ్ర-పుట్టపర్తి : సార్వత్రికల ఎన్నికలలో తెలుగుదేశం కూటమి విజయ దుందభి మోగిస్తుందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారంపల్లె రఘునాథ్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ బీసీలకు పుట్టినిల్లు లాంటిది, బీసీలను తెలుగుదేశం పార్టీని వేరు చేసి చూడలేం అన్నారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా నిరుద్యోగులకు ఉద్యో గ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో నెలకొన్న క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. సార్వత్రిక ఎన్నికలలో బిజెపి జనసేన తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవడమే ధ్యేయంగా ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన సైకో ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చేశారన్నారు. ఉచితంగా దొరికే ఇసుకను సైతం పక్క రాష్ట్రాలకు అమ్ముకుంటూ కోట్ల రూపాయలు తమ ఖాతాలో జమ చేసుకుంటున్నారన్నారు. తల్లికి చెల్లికి న్యాయం చేయలేక బయటకు గెంటేసిన ఈ ముఖ్య మంత్రి రాష్ట్ర ప్రజలకు ఏ విధంగా న్యాయం చేస్తాడో ఆలోచించాలన్నారు. అరాచక జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకే మూడు పార్టీలు కలిసి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సైతం తెలుగుదేశం పార్టీ మీద పూర్తి విశ్వాసం నమ్మకం ఉండడం వల్లే పొత్తుకు ఆహ్వానించిందన్నారు.

సమాజానికి సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివి..

సావిత్రిబాయి పూలేకు నివాళులర్పిస్తున్న నాయకులు

విశాలాంధ్ర-అమడుగూరు : మండల పరిధిలోని గుండువారి పల్లి సమీపంలోని కేజీబీవి పాఠశాలలో ఆదివారం సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలను బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా నాగరాజు పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక అసమానతులను రూపుమాపే అతి ముఖ్యమైన సాధనలో విద్యాసాధనలలో విద్య ప్రధానమైనదని, అలాంటి విద్యలోనే అసమానతలు పెరిగిపోయిన తరుణంలో సర్వ జననం చేయదానికి పూలే దంపతులు చేసిన కృషి, త్యాగాలు మరువలేనివని, నాడు అగ్ర వర్ణాలకి , కొనుక్కో గల వారికే విద్య దొరికేదని,.బ్రాహ్మణీ యతను వ్యతిరేకిస్తూ బాధితులను ప్రేమించి వారి అభ్యున్నతకు పాటుపడిన పూలే అడుగుజాడల్లో సమాజం ప్రయాణించాలన్నారు.నిమ్న కులాలుగా ముద్రపడి విద్య నిరాకరించబడిన వర్గాలకు విద్యను అందించడానికి సామాజిక,సాంస్కృతిక, కట్టుబాట్లను ఎదిరించి ఆచార వ్యవహారాలను ధిక్కరించి సావిత్రిబాయి సామాజిక విప్లవానికి నాంది పలికిందన్నారు. ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు దీంతో సమాజానికి మేలు చేకూరుతుందని అన్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. సావిత్రిబాయి పూలేకు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, గురుస్వామి, సి.వెంకటేష్, విద్యార్థినీలు , తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిలో ఘనంగా చండీహెూమం

విశాలాంధ్ర-లేపాక్షి: మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని లేపాక్షి దుర్గ వీరభద్రస్వామి దేవాలయంలో ఆదివారం మధ్యాహ్నం దుర్గాదేవి అమ్మవారికి చండి హెూమాన్ని ఆలయ కమిటీ ఛైర్మన్ కరణం రమానందన్, ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహామూర్తి ఆధ్వర్యంలో వేదపండితులు సునీలశర్మ సమక్షంలో నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేషంగా పూజలు నిర్వహించారు. వేదపండితులు హెూమాలను నిర్వహించి దుర్గా దేవికి మహా మంగళ హారతి సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం శివపార్వతులను సింహవాహనోత్సంలో ఊరేగించారు. అభిషేకార్చనలు, మహా పూర్ణాహుతి, పార్వటోత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహించారు కార్యక్రమంలో సర్పంచ్ ఆదినారా యణ, వైస్ ఎంపిపి అంజినరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు బోర్ల అంజినరెడ్డి. శ్రీనివాసరెడ్డి, మురళీరెడ్డి, రాత్రికి ముత్యాల పల్లకి, కీలు గుర్రాలు ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతాయని ఈఓ పేర్కొన్నారు.

నేడు కాంగ్రెస్ పార్టీ సమావేశం

విశాలాంధ్ర-గుడిబండ: మాజీ మంత్రి మాజీ ఏపీసీసీ అధ్యక్షులు ప్రస్తుత సిడబ్ల్యూసి సభ్యులు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి ఆదేశాల మేరకు నేడు ఉదయం 10 గంటలకు బూదిపల్లి నాగభూషణం ఇంటిదగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు విస్తృత సమావేశం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు తెలిపారు.బూదిపల్లి నాగభూషణం ఇంటిదగ్గర జరిగే కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశానికి సత్యసాయి జిల్లా అధ్యక్షుడు మడకశిర కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కే.సుధాకర్, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గంగుల వాయిపాళ్యం ప్రభాకర్‌రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు.

గిరిజనులకు పెద్దపీట...

-మంత్రి ఉషశ్రీ చరణ్

విశాలాంధ్ర-పుట్టపర్తి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనులకు పెద్దపీట వేశారని రాష్ట్ర శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్, పుట్టపర్తి శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయి ఆరామం సమీపంలో గిరిజన జన గర్జన వైసిపి జోనల్ ఎస్టీ సెల్ కన్వీనర్ దుంగవత్ రమేష్ నాయక్ అధ్యక్షతన భారీ ఎత్తున సభ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జగన్ అభిమన్యుడు కాదని అర్జునుడని ఎన్ని జెండాలు ఏకమైన వైసీపీ విజయాన్ని ఎవరు ఆపలేరన్నారు. జనం గుండె చప్పుడు జగన్ అని ఆమె పేర్కొన్నారు. ఎస్టీలకు అభివృద్ధి పరంగా సంక్షేమ పరంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పెద్దపీట వేశారని నామినేటెడ్ పదవులతో పాటు పార్టీలో సముచిత పదవులు కట్ట బెట్టారన్నారు. తిరిగి మరొకసారి సీఎం జగన్ ను ముఖ్యమంత్రిగా చేయాలన్నారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, గిరిజన మహిళల కోసం వారి పిల్లల విద్య కోసం ఎన్నో పథకాలను జగన్ అందించడం జరిగిందన్నారు. విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. 500 జనాభా ఉన్న తండాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ దే అన్నారు. అంతకుముందు గిరిజనులు చట్టసభలలో అవకాశం కల్పించాలని కోరారని భవిష్యత్తులో ఆ కోరిక త్వరలో నెరవేరుతుంది అన్నారు.

పేదల సేవలోనే నిజమైన సంతృప్తి

విశాలాంధ్ర-ధర్మవరం: పేద ప్రజలకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉంది అని రోటరీ క్లబ్ అధ్యక్షులు బి. జయసింహ, కార్యదర్శి డి. నాగభూషణ, కోశాధికారి వై. సుదర్శన్ గుప్తా, ఉపాధ్యక్షుడు కే. నరేందర్ రెడ్డి, క్యాంపు చైర్మన్ బి. రామకృష్ణ తెలిపారు. ఆదివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఇప్పటివరకు మా రోటరీ క్లబ్ తరఫున దాదాపుగా 32,500 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించి కంటి అద్దాలు సైతం ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ శిబిరం రోటరీ క్లబ్-శంకరా కంటి ఆసుపత్రి-బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ-అనంతపురం జిల్లా వారి సహకారంతో నిర్వహించామని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు ఎం. నారాయణమ్మ అండ్ కీర్తిశేషులు చిన్న నారాయణ జ్ఞాపకార్థం వీరి కోడళ్ళు, కుమారులు పార్వతమ్మ అండ్ రామాంజనేయులు యశోద, అశోక్ కుమార్, మనవరాలు మోక్షజ్ఞ వ్యవహరించారు. శిబిరంలో 167 మంది కంటి పరీక్షలకు హాజరు కాగా అందులో 112 మంది ఆపరేషనుకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఆపరేషన్ కు ఎంపికైన వారిని ఉచితంగా బెంగళూరుకు తీసుకొని వెళ్లి, ఉచిత ఆపరేషన్‌తో పాటు ఉచితంగా అద్దాలను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. బీపీ, షుగర్ పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహించామని తెలిపారు.కార్యక్రమంలో బోనాల శివయ్య,మాజీ అధ్యక్షులు కృష్ణమూర్తి, పెరుమాలదాస్, మనోహర్ గుప్తా, సత్రశాల ప్రసన్న కుమార్, సోలి గాల్ల వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-కదిరి: ముఖ్య మంత్రి జగన్ మాయలో పడి నిరుద్యోగులు మోసపోయారని టీడీపీ ఇంచార్జి కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం ప్రైవేటు టీచర్స్ లెక్చరర్స్ ఆత్మీయ సమ్మేళన సమావేశంలో ఆయన మాట్లాడుతూప్రజాస్వామ్యంలో ప్రభుత్వం సమాజం పట్ల దైవకార్యంగా ఉండాలని, శాశ్వతమైన ప్రక్రియ మార్పు ఉండాలన్నారు.ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి వెళ్లిపోవచ్చని హామీలు నిర్వర్తించినప్పుడే సార్థకత ఉంటుందన్నారు.నాలుగు సంవత్సరాల ఎనిమిది నెలల కాలంలో కష్టాలు పడ్డామన్నారు.ధనార్జనే ధ్యేయంగా జగన్ పాలన సాగిస్తున్నారని తెలిపారు. వారంలో సిపిఎస్ రద్దు చేస్తామని దరిద్రమైన ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని తుంగలో తొక్కాడని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా సరఫరా చేస్తూ యువతను మత్తులో జగన్ దింపుతున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ప్రజా పాలనపై కనీస అవగాహన లేని వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండటం దురదృష్ట కరమన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని సాగనంపితేనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.రాష్ట్రంలో కుంటుబడిన వ్యవస్థలను దాడిలో పెట్టేందుకే బిజెపితో పొత్తు ఉంటుందని తెలిపారు. టిడిపి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల జీవితాల్లో మార్పులు తీసుకొచ్చే కార్యక్రమం తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వాల్మీకి పవన్ కుమార్ రెడ్డి అనిల్ కుమార్ రెడ్డి జనసేన నాయకులు బ్లూ మూన్ శివ శంకరతో పాటు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు లెక్చరర్లు పాల్గొన్నారు.

కరాటే విజేతలకు సర్టిఫికెట్ల పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కొత్తపేటలో గల మున్సిపల్ గర్ల్స్ బాలికల ఉన్నత పాఠశాలలో మల్టీ స్టార్ ఆల్ ఇండియా బ్రోకర్ కరాటే అకాడమీ కరాటే మాస్టర్ ఇనాయత్ భాషా ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్టులు నిర్వహించారు. ప్రతిభ ఘనపరిచిన 35 మంది విద్యార్థులకు వారి వారి కేటగిరీలో సర్టిఫికెట్లను, ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. ఇనాయత్ భాషా మాట్లాడుతూ నేటి సమాజానికి కరాటే ఎంతో అవసరమని, ముఖ్యంగా బాలికలకు ప్రాణ రక్షణకు, ఆపద సమయాల్లో కరాటే రక్షణ ఇస్తుందని తెలిపారు. కరాటే సాధన విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం అధికంగా కలిగిస్తుందని తెలిపారు. అంతేకాకుండా ఆత్మ రక్షణ, ఆత్మ ధైర్యం కూడా పెంపొందించుకోవచ్చు అని తెలిపారు.

మడకశిర కాంగ్రెస్ పార్టీ ప్రచార రథం ప్రారంభం..

విశాలాంధ్ర-గుడిబండ : నీలకంఠాపురం దేవస్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.సుధాకర్ ఆధ్వర్యంలో ప్రచార రథాన్ని ప్రారంభించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజాలు నిర్వహించారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ త్వరలోనే మడకశిర నియోజకవర్గంలో ప్రతి గడపగడపకు సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో పాల్గొంటారని, 14వ తేదీన మడకశిరలో ఆదిరెడ్డి పాళ్యంలో కాంగ్రెస్ కార్యా లయం ప్రారంభించిన అనంతరం వైఎస్ఆర్ సర్కిల్‌లో భారీ బహిరంగ సమావేశం.. అనంతరం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార షెడ్యూల్‌ను విడుదల చేస్తామని తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 11, మార్చి 2024

తిమ్మమాంబ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం

- బీజేపీ మైనారిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ బాబ్జాన్

విశాలాంధ్ర-ఎన్‌పీకుంట: ప్రపంచ ప్రసిద్ధిగాంచి పర్యాటక కేంద్రంగా వెలుగొందుతున్న తిమ్మమ్మ మర్రిమాను సన్నిధిలోని తిమ్మమాంబ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యులు షేక్ బాబ్జాన్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని గూటిబైలు గ్రామంలో వెలసిన తిమ్మమాంబ ఆలయంలో షేక్ బాబ్జాన్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు తిమ్మమాంబ ఆలయ కమిటీ స్వాగతం పలికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. తిమ్మమ్మ మర్రిమాను వద్ద మహా శివరాత్రి పర్వదినాన్ని మూడు రోజులపాటు భక్తిశ్రద్ధలతో జరిగే ఉత్సవాలను నిర్వహిస్తున్నారన్నారు. తిమ్మమాంబ, బాలవీరయ్య స్వామివారిని భారతీయ జనతా పార్టీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ బాబ్జాన్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరారు. వీరికి ఆలయ కమిటీ సభ్యులు ఎద్దుల వెంకటనారాయణ స్వాగతం పలికి శాలువతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. బాబ్జాన్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం తన వంతు కృషిగా ఏదైనా గుర్తు ఉండేలా సహాయం చేస్తానని, త్వరలో పనులు ప్రారంభించి కచ్చితంగా అభివృద్ధికోసం భక్తుల సౌకర్యార్థం తన వంతు కృషి చేస్తానని బాబ్జాన్ హామీఇచ్చారు. కార్యక్రమం లో బీజేపీ మండల మైనారిటీ అధ్యక్షుడు చాంద్ బాషా, రామాంజులు, ఆదెన్న, శేషాద్రి, రామచంద్ర, తిమ్మప్ప, రవి, బాలవీర, రెడ్డెప్ప, దేవేంద్ర, భాస్కర్, కె.పి.అంజి, ధనుంజయ, రాజు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

జడ్పీటీసీ అనంతరాజు

విశాలాంధ్ర - అగళి : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని జడ్పీటీసీ అనంతరాజు గ్రీన్ భారత్ నియోజకవర్గ అధ్యక్షుడు కామరాజు పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మహాశివరాత్రి పురస్కరించుకొని పూర్వ విద్యార్థులు చేపట్టిన ప్రీమియర్ లీగ్ టెన్నిస్ బాల్ టికెట్ టోర్నమెంట్ లో భాగంగా ఆదివారం గెలుపొందిన విజేత లకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.

సెమీఫైనల్‌లో రావుడి, హుల్లేకేరా జట్టు తలపడగా హుల్లేకేరా జట్టు పై రావుడి జట్టు విజయం సాధించింది. విన్నర్ గా గెలుపొందిన రావుడి జట్టు కు జడ్పీటీసీ అనంతరాజు 30 వేలు రూపాయలతోపాటు ట్రోఫిని అందించారు. రన్నర్ గా గెలుపొందిన హుల్లేకేరా జట్టు కు రెండవ బహుమతి కింద అగళి జడ్పీటీసీ ఉమేష్ 15 వేలు రూపాయలతోపాటు ట్రోఫిని అందించారు.మూడవ బహుమతి కింద గ్రీన్ భారత్ నియోజకవర్గ అధ్యక్షులు కామరాజు అగళి జట్టు కు 10 వేలు రూపాయల తోపాటు ట్రోఫిని అందజేశారు. రామనపల్లి గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు మంజునాథ్ క్రీడాకారులకు భోజన సదుపాయం కల్పించారు. షామియానా చైర్ లు మైక్ సదుపాయాన్ని కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు శ్రీనివాస్ కల్పించారు.వీరందరికి క్రీడాకారులు ఘనంగా శాలువా తో సత్కరించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవికుమార్ సర్పంచ్ లక్ష్మమ్మ హనుమంతరాయప్ప కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ ఎంపీటిసి నాగోజీ బిజెపి నాయకులు దొడ్డారంగే గౌడ్ తదితరులు పాల్గొన్నారు

నేడు గుడిబండ పశువుల సంత వేలంపాట

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలో నిర్వహించే వారపు పశువుల సంత,వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఈఓఆర్డి నాగరాజ్ నాయక్, స్థానిక సర్పంచ్ కరుణాకర్ గౌడ్ తెలిపారు. పశువుల సంతకు రూ.6 లక్షల దరావత్తు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని, అలాగే పంచాయతీకి ఎలాంటి బకాయిలు ఉండరాదని, పంచాయతీ షరతులకు లోబడి వేలంపాట నిర్వహించబడుతుందని, ఆసక్తి ఉన్నవారు వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు.

గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం...

జగనన్నతోనే సాధ్యం .. ఎంపీ రంగయ్య

విశాలాంధ్ర-శెట్టూరు: గాంధీజీ కలలగన్న గ్రామ స్వరాజ్యం జగనన్నతోనే సాధ్యం అనంతపురం పార్లమెంట్ సభ్యులు కళ్యాణదుర్గం సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలో తిప్పనపల్లి గ్రామ సచివాలయం, పెరుగు పాలెం, వైయస్సార్ రైతు భరోసా కేంద్రం యాటకలు వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ నూతన భవనాలు ప్రారంభించారు. అంతరం ఏర్పాటు చేసిన పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి బడుగు బలహీన వర్గాల వారు అభివృద్ధి చెందాలంటే అదే జగనన్నతోనే సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామ సచివాలయం వాలంటీర్ల వ్యవస్థ ద్వారా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే సాధ్యమవుతుందని అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం దాదాపుగా రెండు నెలల కాలంలో 350 కోటి రూపాయలు అభివృద్ధి కోసం ఖర్చు చేయడం జరిగిందని తెలియజేశారు. ఏ గ్రామంలో కూడా నీటి సమస్య రాకుండా చూసుకుంటానని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిఈ,రాజన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పే స్వామి

గ్రామ సర్పంచులు గంగన్న, తిమ్మరాజు, గొల్ల ఈరన్న, విరుపాక్షి, జెడ్పిటిసి మంజునాథ్, ఎంపీపీ లక్ష్మీదేవి ఎంపీడీవో నరసింహారావు, రఘురామారావు వ్యవసాయ అధికారి సంధ్య కుమారి, సర్దార్ ఆలీ,డాక్టర్లు సాయి తరుణ్, సూపర్వైజర్ లీలావతి సరోజమ్మ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయ తిప్పేస్వామి, ఎమ్మెస్ రాయుడు, మాజీ ఎంపీపీ రామ భీమప్ప, సోమనాథ్ రెడ్డి రామకృష్ణ, సత్యనారాయణ రెడ్డి, శివన్న యాదవ్ ముత్యాలు, బోయ వీరాంజనేయులు, చటాకులు రామాంజనేయులు పంచాయతీ కార్యదర్శులు రామాంజనేయులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మౌనిక, హరిత, కవితా రాణి మండల గ్రామ సర్పంచ్లు ఎంపీటీసీలు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ తలారి రంగయ్య

ఉచిత విద్య కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోండి..

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని ప్రభుత్వం ఆర్ సి ఈ 121 సీలో భాగంగా ప్రవేట్ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుకునే విద్యార్థులకు 20 24 -25 విద్యా సంవత్సరానికి గాను ప్రవేట్ పాఠశాలలో ఉచిత విద్య కొరకు ఆన్లైన్ లో ప్రవేశాలను దరఖాస్తు చేసుకోవచ్చని మండల విద్యాధికారులుచంద్రశేఖర్ ,సుధాకర్, తెలిపారు .ఉచిత విద్య అవకాశమును రాష్ట్ర ప్రభుత్వం ప్రవేట్ పాఠశాలలో ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సిఆర్‌పిల ద్వారా వారి క్లస్టర్ పరిధిలోని గ్రామ ,/వార్డులలోని, ప్రజలకు తెలియజేయాలని వారు తెలిపారు ఈ అవకాశం అనాథ పిల్లలకు,హెచ్ఐవి ప్రభావితులకు 5 శాతం సీట్లు, షెడ్యూల్ కులాల వారికి 10శాతం, షెడ్యూల్ తెగల వారికి 4 శాతం, బలహీన వర్గాలకు మరియు మైనార్టీలకు 6 శాతం సీట్లను ప్రభుత్వం కేటాయించారని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య కోసం నమోదు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని మండల శాఖ విద్య అధికారులు పిలుపునిచ్చారు.

సంక్షేమ పాలనకు ప్రజలు పట్టం కట్టాలి....

- మంత్రి ఉషశ్రీ చరణ్ పిలుపు

మంత్రికి హారతిపడుతున్న నాయకులు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని ఆదివారం 3వ వార్డు వెంకటరెడ్డి పల్లి గ్రామంలో రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి ఆత్మీయ పలకరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పనులు చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని దీవించాలని కోరారు. అలాగే 10వ వార్డు నందు కూడా ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని చేపట్టారు. కౌన్సిలర్ హారతి బాబు ఆధ్వర్యంలో పరమేశ్వరపురం కాలనీ, వెంకటాపురం తండా, శ్రీరాములయ్య కాలనీ విస్తృతంగా పర్యటించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అడిగి తెలుసుకుని సంక్షేమ సారథిని దీవించాలని 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చైర్మన్ ఉమర్ ఫరూక్, వైస్ చైర్మన్ సునీల్, కౌన్సిలర్లు సుధాకర్ రెడ్డి, ఫరూక్ ,తయుబ్ ,సద్దాం, రామాంజనేయులు, గణేష్ శ్రీరాములు, వైసిపి నాయకులు నరసింహులు, కొండలరాయుడు, తిమ్మారెడ్డి, మారుతి పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థికి అభినందనలు వెల్లువ సంఘీభావం..

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ తెలుగుదేశం జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మని పెనుకొండ నియోజకవర్గం నర్సాపురం బీరేపల్లి, పరిగి ,ఎర్రగుంట, రొద్దం మండలం దొడగట్ట పంచాయతీ తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున కలిశారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించడానికి గ్రామంలో అందర్నీ కలుపుకొని పోవాలని, పెనుకొండలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేసి మళ్లీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడుని చేద్దామని పిలుపునిచ్చిరు. తెదేపా నాయకులు జనసేన నాయకులు పాల్గొన్నారు.

వృద్ధుల మధ్య పుట్టినరోజున వేడుకలు

విశాలాంధ్ర-యాడికి: మండలంలోని రాయలచెరువు గ్రామంలో ఉన్న లీలావతి వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య కె.వాసవి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. నంద్యాల జిల్లా నల్లమేకల పల్లి గ్రామానికీ చెందిన బాట సుధాకర్ కృష్ణవేణి దంపతుల కూతురు కె. వాసవి పుట్టిన రోజు సందర్భంగా లీలావతి వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు పంచిపెట్టారు. ఆనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు నరేంద్ర, సుంకమ్మ, సుబ్బులు, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన, బీజేపీ కలయికతో విజయ దుందుభి మోగిస్తాం

విశాలాంధ్ర-పుట్టపర్తి : సార్వత్రికల ఎన్నికలలో తెలుగుదేశం కూటమి విజయ దుందభి మోగిస్తుందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారంపల్లె రఘునాథ్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బీసీలకు పుట్టినిల్లు లాంటిది, బీసీలను తెలుగుదేశం పార్టీని వేరు చేసి చూడలేం అన్నారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా నిరుద్యోగులకు ఉద్యో గ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో నెలకొన్న క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు.

నాగేపల్లిలో పంచాయతీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం..

విశాలాంధ్ర-లేపాక్షి: మండలంలోని కోడిపల్లి పంచాయితీ పరిధిలో వున్న నాగేపల్లి గ్రామంలో పంచాయితీ నిధులతో గ్రామ సర్పంచ్ మంజునాథ్ సిసి రోడ్డు నిర్మాణంను ఆదివారం ఉదయం చేపట్టారు. ఎన్నో ఏళ్లగా రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ప్రజల అభ్యర్థన మేరకు పంచాయితీ రూ.5.50 లక్షలతో నిర్మాణం చేపట్టడం పట్ల గ్రామస్థులు సంతోషంను వ్యక్తం చేసారు.

భాజపాతోనే రాష్ట్ర అభివృద్ధి

కాకినాడ పీఠాధిపతి పరిపూర్ణానంద స్వామిజి

విశాలాంధ్ర-రొళ్ల: భాజపాతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని కాకినాడ పీఠాధిపతి పరిపూర్ణానంద స్వామిజి తెలిపారు. దేశంలోనే ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందని ప్రస్తుతం తెదేపా, జనసేన భాజపా మద్దతుదారులను గెలిపిస్తే రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా ఒక్కసారి నాకు అవకాశం ఇస్తే పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తామన్నారు. ఆదివారం మడకశిర నియోజకవర్గం పరిధిలోని భాజపా, తెదేపా, జనసేన నాయకులతో కలిసి నీలకంఠాపురం దేవస్థానంను హేమావతి సిద్దేశ్వర స్వామి ఆలయాన్ని అనంతరం శ్రీ కొల్లాపురి మహాలక్ష్మి ఆలయం సుబ్రహ్మణ్యేశ్వర, కమటేశ్వర స్వామి, కొత్తపాళ్యం వెంకటేశ్వర స్వామి దేవాలయాల పుణ్యక్షేత్రాల్లో పర్యటించారు. అనంతరం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా నన్ను గెలిపించుకుంటే అన్ని రకాలుగా ప్రజలకు అందుబాటులో ఉండి పార్లమెంట్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కిషన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం. ముద్దరాజు, భాజపా మండల అధ్యక్షుడు బద్రీనాథ్, జనసేన మండలాధ్యక్షుడు రంగస్వామి, సీనియర్ నాయకులు ఈరచిక్కప్ప, న్యాయవాది ఉమేష్ పాల్గొన్నారు.

వైభవంగా రంగనాథేశ్వర స్వామి రథోత్సవం...

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని గోవిందవాడ గ్రామంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఎణ్ణేరంగనాథేశ్వర స్వామి(యన్నప్ప తాత) రథోత్సవం వైభవంగా నిర్వహించారు. అర్చకులు ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు తెలిపారు. స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి ఆకు పూజ పుష్పాలంకరణ అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి మూల విరాట్ ను పల్లకిలో ఊరేగింపుగా తీసుకువచ్చి నలభై అడుగుల రథంపై కొలువు తీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డబ్బు వాయిద్యాల మధ్య స్వామి నామస్మరణంతో భక్తులు రథోత్సవాన్ని ఆలయం వద్ద నుండి బసవన్న కట్టవరకు లాగారు భక్తులు రథం పైకి అరటి పండ్లు వేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆంధ్ర కర్ణాటక నుండి వేలాదిమంది భక్తులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బొమ్మనహాళ్ ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

తిమ్మమాంబ హుండీ ఆదాయం లెక్కింపు....

విశాలాంధ్ర-ఎన్‌పికుంట: మహాశివరాత్రి జాగరణ మహోత్సవాలను పురస్కరించుకొని గూటిబైలు గ్రామంలోని తిమ్మమ్మ మర్రిమాను వద్ద నిర్వహించిన మహోత్సవాల హుండీ ఆదాయాన్ని ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు లెక్కించారు. మూడు రోజులు పాటు జరిగిన ఉత్సవాలలో హుండీ ఆదాయం రూ.3 లక్షల 4 వేలు వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు, జాగరణ మహోత్సవాలను నిర్వహించడానికి రూ. 3 లక్షల 62 వేలు ఖర్చు పెట్టాల్సి వచ్చిందన్నారు. ఉత్సవాల నిర్వహణకు ఆదాయం కంటే ఖర్చులు అధికంగా వచ్చిందని, అధిక భారాన్ని ఆలయ కమిటీ సమక్షంలో పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. తిమ్మమాంబ ఉత్సవాలలో వచ్చిన ఆదాయాన్ని అమ్మవారి పేరు మీద ఉన్న పోస్టల్ ఖాతాలో ఈ సొమ్మును జమ చేయనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా వివరించారు. ఉత్సవాలలో సహకరించిన ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ వారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

టీడీపీ, జనసేన, బీజేపీల కలయిక చారిత్రాత్మకం..

విశాలాంధ్ర-పెనుకొండ: తెలుగుదేశం, జనసేన, బీజేపీల కూటమిని పార్టీ సభ్యులుగా మేము అందరం స్వాగతిస్తున్నామని పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న క్లిష్టపరిస్థితుల ఆధారంగా అధినేత చంద్రబాబు నాయుడు పొత్తు నిర్ణయం తీసుకున్నారు- వైసీపీ నిరంకుశ పాలనను తుదముట్టించేందుకు 3 పార్టీలు కలిసి పోటీ చేయనున్నాయి. జగన్‌రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడింది-అప్పులాంధ్ర ప్రదేశ్‌గా మార్చింది ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం. కులంతో సంబంధం లేకుండా బీసీలు, ఎస్సీ, ఎస్టీలపై దాడులు జగన్‌రెడ్డి ప్రభుత్వంలో జరిగాయి. వైసీపీ పాలనలో ప్రభుత్వం అంటే కేవలం జగన్ రెడ్డి, విజయసాయి రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, ధనుంజయ్ రెడ్డిగా మారింది. ఈ ప్రభుత్వంలో బీసీలను ఎంత హీనంగా చూశారో వైసిపి బీసీ సెల్ అధ్యక్షుడు జంగా కృష్ణ మూర్తి మాటల్లోనే విన్నాం. బీసీలకు తెలుగుదేశం పార్టీ పుట్టినిల్లు లాంటింది. మొన్న జరిగిన జయహో బీసీ కార్యక్రమం ద్వారా మరోసారి రుజువైంది-ఇంత అరాచక జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దెదింపేందుకు మూడు పార్టీలు కలిసి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనున్నాయి- తెలుగుదేశం పార్టీపై కేంద్రంలో ఉన్న బీజేపీ పెద్దలకు కూడా నమ్మకం కలిగింది. అందుకే కేంద్రమే పొత్తులకు ఆహ్వానించింది.-తెలుగు ప్రజల కోసం, ఆంధ్రప్రదేశ్ అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ సంకల్పించిన మహాయజ్ఞానికి ఇటు జనసేనతో పాటు, బీజేపీ కూడా కలిసి వస్తోంది.చంద్రబాబు నాయుడు దార్శనిక పాలన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రక్షగా ఉంటుందని మేము నమ్మాము, అతిపెద్ద జాతీయ పార్టీతో పాటు దేశం మొత్తం మాకు మద్దతిస్తోందని తెలిపారు.

విశ్వేశ్వర రెడ్డికి మద్దతుగా వైసీపీ వాల్మీకి విభాగం నాయకులు ప్రచారం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలోని వివిధ వార్డులలో ఆదివారం వైఎస్ఆర్సిపి పార్టీ విభాగానికి సంబంధించిన వాల్మీకి కులస్తులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన మంచిని వివరించారు. అభివృద్ధి.. సంక్షేమం కావాలంటే వైస్సార్సీపీ ఉరవకొండ సమన్వయ కర్త వై.విశ్వేశ్వరరెడ్డిని, ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణను వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ నరసింహులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ సుశీలమ్మ, వైసీపీ బీసీ విభాగం నాయకులు ఉల్లిగప్ప, ముందాస్ ఓబులేసు, నాగప్ప, తలారి శ్రీనివాసులు వార్డు సభ్యురాలు ఓబులమ్మ, ఆ పార్టీ నాయకులు ఓబులేసు, లింగన్న పాల్గొన్నారు.

కరాటే విజేతలకు సర్టిఫికెట్ల పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కొత్తపేటలో గల మున్సిపల్ గర్ల్స్ బాలికల ఉన్నత పాఠశాలలో మల్టీ స్టార్ ఆల్ ఇండియా బ్రోకర్ కరాటే అకాడమీ కరాటే మాస్టర్ ఇనాయత్ భాషా ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లు నిర్వహించారు. ప్రతిభ కనపరిచిన 35 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లను, ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. ఇనాయత్ భాషా మాట్లాడుతూ ముఖ్యంగా బాలికలకు ప్రాణ రక్షణకు కరాటే రక్షణ ఇస్తుందని తెలిపారు.

సంక్షేమ రారాజు జగనన్నను గెలిపించుకుందాం

- బి.ఎస్ మక్బూల్

విశాలాంధ్ర-కదిరి: సంక్షేమ రారాజు, అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని రెండోసారి గెలిపించుకుందామని వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ పేర్కొన్నారు. ఆదివారం పుట్టపర్తి జిల్లా కేంద్రంలోని సాయి ఆరామం సమీపాన నిర్వహించిన వైసీపీ గిరిజన జనగర్జన మహాసభలో ఆయన మాట్లాడుతూ రాయల సీమలోనే అత్యధిక గిరిజన జనాభా కలిగిన కదిరి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరినీ నా కుటుంబ సభ్యులుగా భావిస్తున్నానని తెలిపారు. ఆరు మండలాల్లోని గిరిజన సోదరులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లోనూ తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు. మీ పిల్లలు ఉన్నత చదువులు చదవాలన్నా, గిరిజన విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలన్నా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. తండాలను గ్రామాలుగా మార్చడంతో పాటు జీవన ప్రమాణాలను మెరుగుపరచాలంటే జగనన్నే మళ్లీ రావాలని కోరారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.